...రత గాథా సంగ్రహం

...స్థానములో నిలువలేదు. ఎంత చనవుగా బుజ్జగించుచు

నంపుచున్న శిష్యులు బెబ్బులిని జూచిన వారివలె పోవుచు

వలె గడగడలాడుచుందురు. ఆశ్రమమున (బ్ర)వేశించిన పిద

పంగానము గడచుచున్నప్పటికిని నెప్పుడేమి పరీక్ష యొనర్చు

నో యని హృదయములు భయకంపితము లగుచునే

యుండును. పరీక్ష రాగానే బాధలు వదలించికొని గృహమ్ము

లకు పోవచ్చునని సంతోషమును, వారికి నుండవపోదు.

[illegible]త్తై నొక తప్పు గావించుచు నున్నానుకొనినవారికి, (బ్ర)హ్మ

వర్చస్సుపేతమై, (భ)యంకర దు(ర్దృ)ష్టమైన కులపతియానన

ము హృదయమున గోచరించును. అంతటితో వారు తప్పు

గా వింపక [illegible]తురు. [illegible] ఎంత పెద్దదియైనను బాప

మది [illegible] యుండును ఆశ్రమములోని

[illegible] నము తప్పదు. ఆ కాలపు కాలవ

[illegible] పడినను బాధలేదు. మహర్షి

[illegible] స్వామీ! ఆరుణి [illegible] కులమే.

చేని వడ్డు [illegible] చూచి [illegible]

[illegible] బలిసిన నను [illegible] నారుణి

[illegible] సుందెను. [illegible] తప్పదు.

[illegible] యుపాయము లోచేను. [illegible]

[illegible] సంభాషణములు సేయుచు [illegible] ముగా దానే [illegible]

[illegible]ను. కృతకృత్యుండ నైతి నని యూరుకో ప్రార్థించెను
సాయంకాలము వచ్చెను నతఁడట్లే పరుండి యుండెను.

అగ్నిశాలయందు సాయంతన సవనాగ్ని మండసాగెను. అంభారవములు చేయుచు నాశ్రమమునకు వచ్చుచున్న గోవుల ఖురపుటములచే రేఁగిన కెందూళులు మార్గములయందు యవనికలు వేసినట్లు చూపులకడ్డమై కనిపించుచుండెను. తాపస వనితలు టజాంగణములయందు గోమయోదకమును జల్లి ముగ్గులు పెట్టుచుండిరి. కలధ్వనులు సేయుచుఁ బక్షులు గూండ్లను జేరుచుండెను. వనకుసుమవాసితమైన మలయానిలము మెల్లమెల్లగా వీవఁదొడఁగెను.

అట్టియెడ ధౌమ్యుఁ డాశ్రమము ముందు వ్యాఘ్రాజినపైఁ గూర్చుండి, ధర్మశాస్త్రగ్రంథము నొకదానిఁ జూచుచు, "నారుణీ!" యని కేక వైచెను. వెంటనే కొందఱు శిష్యులు వచ్చి, "స్వామీ! ఆరుణి యుటంతే, ప్రొద్దున మీరు చేనికడకుఁ బోయి చూచిర[illegible] యాదేశించితిరి. ఇంతవఱకు నాయాశ్రమము[illegible]బలసి రాలే"దని చెప్పిరి. అంత చూచుట కింపుగా నుండెను. [illegible]! ప్రొద్దున నుండియు, నత[illegible] సంభావనములు సేయుచు[illegible] యెనా" యని వగచుచు శిష్య[illegible] లైను. అచటు నారుణి వా[illegible]

గని[illegible]ంచలేదు. అంత ధౌమ్యుఁడు బిగ్గరగా "నారుణీ!" యని కేక [illegible]ట్టెను. కేక వెంటనే గనిమలో నీటికడ్డముగాఁ బరుండి యున్న యతఁడు లేచి గురుపుంగవా! యిదె వచ్చుచుంటినని పరుగున వచ్చి ధౌమ్యుని పాదములపైఁ బడెను. ఇంత వఱకు [illegible]ల యాలసించితివని గురుఁడు ప్రశ్నింపఁగా నీటినిఁ గట్టు యను నిలుపఁ దరపోగాఁ దానే యడ్డముగాఁ బరుంటినని విష యము నంతయు నారుణి వచించెను. అతని గురుభక్తికి నాజ్ఞా పాలనమునకు సంతసించి ధౌమ్యుఁడు తన యాశ్రమమునకుఁ దీసికొని వచ్చి మహర్షుల [illegible]రావించి వృత్తాంతము నంత యును [illegible]ప్పి యారుణి నొక్కసారి కౌఁగిలించుకొనెను వెంటనే సకల వేదములు, శాస్త్రములు, విద్యలు, నద్దములోఁ దోఁచినట్లుగా నొక్కసారి భాసించెను. తండ్రీ! కృతార్థుఁ డవైతివి. ఇఁక నింటికిఁ బోయి వివాహమాడుమని ధౌమ్యుఁడు సెల విచ్చెను. ఆరుణియు నాచార్యునకు వందనముఁ జేసి యందఱి కడ సెలవుఁ దీసికొని తన [illegible]గ్రామంబున కరిగెను.

నా యాశ్ర[illegible]గా బలిసి[illegible]ధౌమ్యుఁ డుపమన్యువనెడి బాలుఁ[illegible]కింపుగా నుండెను. ఆ యుపమన్యువు మొదటి [illegible]సంభావనము లేయుచు[illegible]పుటు యందునియు: [illegible] కడుంగడు శ్రద్ధాభ[illegible]

నిర్వహించుచుండెను.

ప్రతిదినము నుదయముననే స్నానసంధ్యార్చనాదుల నొ-
చి యతఁడు ధేనువులఁ బిదికి పాలను వంటశాల యందిచ్చి
పిదపఁ బ్రాంతాగ్రహారంబునకుఁ జని భైక్షాన్నమును దెచ్చి
యుపయోగించి వత్సములఁ గోశాలలో బంధించి యావుల
నడవికిఁ దోలుకొని పోవును. పచ్చిక యున్న చోటులనెల్ల
వానిని మేఁపును. క్రూర మృగ బాధ వారయకుండ సదా నే-
త్రములతోఁ గనిపెట్టుకొనియుండును. వాని దాహము నూహిం-
చి సెలయేటి వాగులయందు నీళ్లు త్రావించును. ఆ ధేనువుల
పరుండినచో నతఁడు నక్కడనే పరుండును. అవి లేచినచో న-
తఁడు లేచును. ఇట్లు వాని ననువర్తించి సాయంసమయమున
మరల నాశ్రమమునకు వానివెంటనే వచ్చును. నియమితమైన
చోటుల వానిని గట్టివేసి యాగోవుల శరీరమును జక్కఁగాఁ దుడి-
చి వలసినప్పుడెల్ల మేఁత వైచుచుండును. అవి యుండుతావు
జక్కగా శుభ్రపఱచును. ఆ యుపమన్యుని పోషణావ-
నా యావులు చక్కగా బలిసి పీనములైన పొదుగులతో
జూచుట కింపుగా నుండెను. అవియు నాతనిఁ జూడఁగనే
హంభారవములు సేయుచు విశ్వాసమును బ్రకటించుచుం-

ఉపమన్యువు పుష్టిగల మానిసి. అతని దేహము మిక్కిలి బలిసి బంగారువలె ధగధగ మెఱయుచుండును. ఒక్క దినమున గురుఁడుపమన్యునిఁ బిలిచి, "నాయనా! ప్రతిదినము నీవేమి తినుచున్నాఁడు" వని అడిగెను. అంతనతఁడు "స్వామీ! భైక్షాన్నమును భుజించుచున్నా" నని బదులుచెప్పెను. పిదప ధౌమ్యుఁడు, భిక్ష చేసికొని వచ్చిన యాయన్నమును మాకుఁ జూపకనే తినుచుంటివా? దేనినైన గురువుల కర్పించి వారొసంగిన దాని నుపయోగింపవలయును. శిష్యుఁడు. ఇది మొదలు కొని మాకర్పింపక నీవు భిక్షాన్నమును భుజింపకుమని నుడివెను. చిత్తమని యుపమన్యువు వెడలిపోయెను. నాఁటినుండియు భిక్షాన్నమునంతయు నాచార్యున కిచ్చుచుండెను. కాని దానిలో నతనికి గురుఁడేమియుఁ బెట్టనే యే మొత్తమును స్వీకరించుచుండెను. ఉపమన్యుఁడూరకనే తిరిగి పోవుచుండెను. పది దినములు గడచెను. ధౌమ్యుఁడుపమన్యునిఁ జూచెను. అతఁడెప్పటియట్లే బలిసియుండెను. వానిని మరలఁ బిలిచి గురుఁడు నీవేమి యాహారము నుపయోగించుచుంటివని యడిగెను. "ప్రభూ! మరల రెండవసారి పోయి నల్లిండ్లయందు భిక్ష గావించుకొని తెచ్చి తినుచున్నాఁడ నని యతఁడు ప్రత్యు

రముఁ జెప్పెను. ధౌమ్యుఁడు దాని విని, "అయ్యో మనవంటివార లెందరో గృహస్థులను భిక్షించుచుందురు. అందరికి భిక్షము వెట్టుటయే వారికి బాధాకరమై యుండును. అట్టిస్థితిలో నొక్కొక్కడే రెండేసిసారులు భిక్షకు వెళ్ళిన వారికి మనస్సెట్లుండును. కూడని పని చేయుచున్నావు. రెండవసారి భిక్షకు పోకు"మని చెప్పెను. చిత్త మని శిష్యుఁడు వెడలిపోయెను.

మఱికొన్ని దినములు గడచెను. ఉపమన్యు వెప్పటి యట్లే యుండెను. అందుల కాశ్చర్యమొంది యాచార్యుఁ డతనిఁ బిలిచి మరల నెప్పటి యట్లే యడిగెను. దాని కుపమన్యుఁడు "దేవా! మన యావుల పాలు ద్రాగుచుంటి"నని చెప్పెను. విని గురుఁడు, "బిడ్డా! ఆశ్రమ ధేనువులు నీవి కావు. పరులద్రవ్యమును వారి యనుమతిలేక గ్రహింపవచ్చునా? యాపని యెప్పుడును జేయకు"మని వచించెను. గురువుల చిత్తానుసారియై నడచెద సెలవని యతఁడు తనపనిఁ గావించుకొనఁ బోయెను. మరలఁ గొన్ని దివసంబులు నడచిన్నవి. అతఁడు యథాపూర్వము గానే యుండెను. ధౌమ్యుఁడు పిలిచి మరలఁ బ్రశ్నించెను "తండ్రీ నేను గోక్షీరములఁ ద్రాగుటలేదు. కాని దూడలు ముడుచునపుడు వాని సెలవుల వెంట వచ్చుచున్న నురుగును దిను

చున్నాఁడు" అని యుపమన్యువు ప్రత్యుత్తర మిచ్చెను. ఆమాట విని యాచార్యుఁడు, నాయనా! అట్లు చేయరాదు. వత్సములు మహా సాధువులు. నీవు తినుచున్నావని యవి తాము త్రాగు పాల నుగూడ ఫేన రూపముగా వదలును. నీ కొఱకై యవి కడుపుఁ గట్టు కొనును. నీ గర్భశాంతికై వాని కడుపు మాడ్చుట నీకుఁ దగిన పని కాదు. కనుక నాపని చేయకుమని గట్టిగా వాకొనెను. సరే యని యతఁడు వెడలిపోయెను.

కాని యావేళ నాయుపమన్యువు తికమకపడెను. భిక్షాన్నమును గురున కర్పింపవలెను. దానిలో నతఁడు తనకుఁ దినుటకేమియు నిచ్చుట లేదు. రెండవసారియూ, భిక్ష మెత్తరాదు. గోక్షీరములఁ ద్రావరాదు. పోనీ నురుగన్ను నుపయోగింపవచ్చునన్న దానిఁగూడ వలదని నిర్దేశించినాఁడు. ఇఁక నేమి యాహారమును దిని బ్రదుకవలెను. అన్నియు వలదంటిరి, మఱి నేను దేనితో క్షుత్తు నివారింపవలెనని గురువు నడుగుటకు వీలులేదు. కులపతి నియోగించినట్లు నడచుకొనుటయే గాని, యదియేమి? యదియెందులకు? అని ప్రశ్నించుటకు శిష్యులకు నధికార మెక్కడిది? కానిమ్ము గుర్వాజ్ఞ. యని యతఁ డొకరోజు నను గోవులఁ దోలుకొని పోయెను. కాని యచట నాతని

ఆకటి మంట పెల్లుగా సాగెను. ఆవుల వలన నేమియు దొరకక పోయెను. అంత నా యుపమన్యువు క్షుద్బాధ భరింపలేక ప్రతి దినమును జిల్లేడాకుల భక్షింపసాగెను.

ఒకటి రెండు రోజులు గడచెను. జిల్లేడాకుల విషము శరీరమంతయుఁ బ్రాకి యడవిలో నుండగనే యతనికిఁ గన్నులు గానరాక పోయెను. అట్లే తిరుగుచుండగా నతఁ డొక పాడు బడియున్న పెనునూతఁ బడిపోయెను. పైకి రావలెనని యతఁ డెంత ప్రయత్నించినను సాధ్యపడలేదు. చేయునది లేక యతఁ డిక నందులోనే నిలిచిపోయెను.

సాయంకాలమునకు గోగణ మాశ్రమమునకు వచ్చినవి. ఉపమన్యువు మాత్రము రాలేదు. వెనుక నున్నాడేమో యని యాశ్రమవాసులు చూచిరి. సూర్యుఁ డస్తమించెను. ప్రొద్దు పోయెను. ఉపమన్యుఁడు రాలేదు. కులపతియు మిగిలిన వారును నతఁడు రాని కారణమేమి? క్రూర మృగములేవైన హింసించియుండునా? ఆశ్రమవాసిని మృగములు సమీపింపలేవే? మఱి యేమి పొందువున నతఁడు తిరిగిరాక యుండునని యిట్లు విచారపడిరి. రెండవనాఁ డుదయముననే శిష్యులతో ధౌమ్యుఁ డరణ్యమున కరిగి యచ్చట వెదకివెదకి చివరకు

నూతిలోఁ బడియున్న యుపమన్యువును గాంచెను. "పుత్రా! యే ల యిట్లు నూతిలోఁ బడితివని యడిగెను. గురుని కంఠనాదము ను వినగానే యుపమన్యువు సంతసించి నమస్కరించి "ఆచార్య పుంగవా! మీ యాజ్ఞానుసారముగా వర్తించుచున్ననే నాకలి బాధ సహింపలేక జిల్లేడాకులను దింటిని. దానిచేతఁ గాఁబో లు నాకన్నులు రెండును గానరాకుండఁ బోయినవి. ఆ కారణము న వచ్చుచు నీ బావిలోఁ బడి పైకి నెక్కలేక యిక్కడనే యుంటి నని యతఁడు చెప్పెను. దానివిని ధౌమ్యుఁడు "కుమారా! భయ పడకుము. నీకుఁ గొన్ని ఋగ్వేద మంత్రముల నిచ్చెదను. వాని నిచటనే యుండి జపింపుము. అశ్వీదేవతలు వచ్చి నీకన్నుల నిత్తురు. పిదప నాశ్రమమునకు రమ్మని, అశ్విదేవస్తుతిపర ములైన యా ఋక్కులను నుపమన్యువునకుఁ జెప్పి శిష్యులతో ధౌమ్యుఁ డాశ్రమపదమునకుఁ దిరిగిపోయెను.

యచటనే యుండి యుపమన్యువు తదేకదీక్షతో నశ్వీదేవతల నా ఋక్కులతో స్తోత్రముఁ గావించెను. మూఁ డహోరాత్రములు గడచెను. నాలవనాఁ డా నాసత్యు లతనికిఁ బ్రత్యక్షమై యొక యపూపమును జూపి "యు

పమన్యూ! దీనిని భక్షింపుము. నీ నేత్రములు రాఁగలవని యాఁ
బోయిరి. అంతనతఁడు గానక "యయ్యా! యీ యపూపంబుఁ
దినుటకు నాకు గుర్వాజ్ఞ లేదు. ఆచార్యునను మతి లేక యా
హారము నుపయోగింపను. గావున నేత్రములు మాత్ర మిందు వేను
అంత. వారు. పూర్వము నీ గురువునకు నిట్లే నేత్రములు పోయిన
వి. అప్పుడతని కిట్లే యపూపము నిచ్చితిమి. గురువునానతి
లేకయే యతఁడు భక్షించినాఁడు, నీ గురుని యట్లే నీవును
జేయుము. తీసికొమ్మని మరల నిచ్చిరి. ఉపమన్యువు వారిం
చి నా యాచార్యుఁడు గురువునాజ్ఞ లేకయే తిన్నాఁడేమో
వారి సంగతి నాకేల? గురువు చేసిన యట్లు శిష్యుఁడు చేయ
రాదు. చెప్పిన యట్లు గదా చేయవలయును. కనుక నేత్రము
లడుగమని చెప్పినేగాని వారిచ్చునది తినుమని నా యాచార్య
లు చెప్పలేదు. కనులను మీరిచ్చిననుసరే, యీయక పోయినను
సరే, కాని యీ యపూపము మాత్రము నేను దినను. ఇప్పుడు
గురునిచే నాకు నాహారము నిషిద్ధమై యున్న"దని ఖండిత
ముగాఁ జెప్పెను. అంత నాశ్వినేయులతని గురుభక్తికి
మెచ్చి, కన్నులిచ్చి "సౌమ్యుఁడా! గురువునానతి లేక మేమిచ్చిన
మాత్రనే యపూపముఁ దినినందున మీ గురువునకు దంత

ములున్నగా మాత్రమే యయ్యెను. దానిచేన యోదుఁడను పేర తనికిఁ గలిగినది. నీవు గురువు నాజ్ఞ పాలించి తిన లేదు గనుక నీ దంతములు బంగారు మయములగును. నీకు సర్వశుభములు కలుగును బొమ్మని వారు తిరోహితులైరి.

ఉపమన్యువు నూతినుండి పైకెక్కి యాశ్రమమునకు వచ్చి గురునిపాదములపైఁ బడి, జరిగిన దంతయు విన్నవించెను. ధౌమ్యుఁడానందపడి నాయనా! నీ గురుభక్తికి మెచ్చితిని. నీవు కృతార్థుఁడ వగుదువుగాక. ఇఁక నీవు గృహస్థాశ్రమమునకుఁ బోవచ్చునని సెలవిచ్చెను. వెంటనే యతఁడు సర్వవిద్యాపారంగతుఁడై తన యిచ్చవచ్చిన చోటికి వెడలిపోయెను.

ధౌమ్యుఁడు గౌతముఁడను శిష్యుని గృహకృత్యముల యందు నియోగించెను. అతఁడు మిగుల నోపికతో నాపనుల నెరవేర్చుచుండెను. గురుపత్ని యెప్పుడేది చెప్పినను మాటాడఁడు. అతనికి రాత్రియని లేదు. పగలని లేదు. వానలేదు. ఎండలేదు. చలిలేదు. సర్వకాల సర్వదేశ సర్వావస్థల యందును, గురుఁడును, గురుభార్యయు నియోగించిన పనులను జేయుటయే యతనికిఁ బరమార్థము. ఎంతకాలము గడచినను గౌతమునకు

నాచార్యుఁ డింటికిఁ బోవ ననుజ్ఞ యిచ్చుట లేదు. ఉన్నకొలఁది పనులు హెచ్చుచుండెను. కాని గౌతమునకు విసుగు లేదు. మనస్సు నన్నైన నతఁడు బాధపడఁడు. ఆచార్యసేవఁ జేయఁగలిగెనని నానందమె కలిగెడిదే యతని యందుఁ గానవచ్చును. ఇట్లెంతకాలము పనులు చెప్పి బాధించినను మార్పులేని యతని యెడ ధౌమ్యునకనుగ్రహము గలిగి యొకదినమునఁ బిలిచి వత్సా! నీవంటి యుత్తమ శిష్యుఁడు మఱి యొకఁడు లేఁడు. ఇఁక బ్రహ్మచర్యమును ముగించుకొని వివాహమాడుము పొమ్ము. నీకు సర్వశాస్త్రములును కరగతము లగునని యాశీర్వదించెను. అట్లే వెంటనే యతనికి వేదములు శాస్త్రములు సర్వమును కరతలామలకము లాయెను. గౌతముఁడు. గురునికడ గురుపత్నికడ సెలవు పుచ్చుకొని స్వగృహమునకేగెను.

గౌతముని భార్య యహల్య. మహా సౌందర్యము గలది. గౌతముఁడును భార్యా సహితుఁడై యొక యాశ్రమమును నిర్మించి కులపతియై శిష్యులతోఁ గాలముఁ గడపుచుండెను. అతఁడు ధౌమ్యాశ్రమమునఁ దాను బడిన బాధలఁ దలంచుకొని దయాళుఁడై శిష్యుల కేపనులఁ జెప్పక యుండును. కొంత కాలము గడవగనే బ్రహ్మచర్యము నుండి శిష్యులను గృహస్థాశ్రమమునకే పరీక్ష యొనర్పక పంపుచుండెను. ఇట్లుండ నొక్కసమయమున జనమే

జయుండను నొకరాజు వచ్చి తన యజ్ఞమున కుపద్రష్ట గావల
సినదని గౌతముని నర్థించెను. అతఁడును దాని నంగీకరించి
భృగువంశస్థుఁడైన యుదంకుఁడను నొకశిష్యునిఁ బిలిచి యాశ్ర
మవాసుల యెందఱి సమక్షమున, "నేను జనమేజయుని యజ్ఞ
మును జేయింపఁ బోవుచున్నాఁడ. నావచ్చునంత వఱకు నీవు నా
బదులుగా నాశ్రమమున నేకొఱంతలులేక యుండునట్లుగాఁ జూచు
చు జాగరూకుఁడవై వర్తింపు మని యాదేశించి యజ్ఞమునకుఁ
బోయెను.

కొన్ని దినములు జరిగిపోయెను. గౌతమపత్నియైన యహ
ల్య రజస్వలయై నాల్గవనాఁడు ఋతుస్నానముఁ గావించెను
అంతట నాశ్రమమున నుండు వృద్ధ వనితలు కొంద ఱుదంకుని
రావించి నీ యుపాధ్యాయుని కాంత ఋతుమతియై స్నాన
మొనర్చి యున్నది. ఆ భార్యఁ డాశ్రమమున లేఁడుగదా. భర్త
లేనికతన నామె విషాదపడుచున్నది. గౌతముఁడు తనకు బదు
లుగా నాశ్రమమున నిన్ను నియోగించి వెళ్ళినాఁడు. కావున
నిప్పుడామె ఋతుమతి యగుట వ్యర్థము గాకుండ నీవు చేయ
వలసి యున్నదని పలికిరి. అందుల కతఁడు విషాదపడి యిట్లనె
ను: స్త్రీలైన మీ మాటలచే నేనీ పని యందుఁ బ్రవర్తింపఁజాలని

మా యుపాధ్యాయుఁడాశ్రమమును రక్షింపుమని చెప్పెనేగాని యే యకార్యమునైనఁ జేయుమని చెప్పలేదు. ఇంతటి పాపభూయిష్ఠమైన యకార్యమును నేను చేయజాలననివచించెను. అంతవారందఱు సిగ్గుపడిరి.

పిదప బహుకాలమునకు గౌతముఁడాశ్రమమునకు వచ్చి యుదంకుని యుదంతము నంతయును విని మిగులసంతసించెను. అహల్యకు మాత్రము క్రోధమించుకంత యుదంకునిపై నంకురించెను.

ఒక్కనాఁ డహల్య యుదంకునిఁ బిలిచి ఓయీ వడుగా! నేఁటికి నాలవ దినంబున నొక పుణ్యవ్రతంబుపస్థితమై యున్నది. కావున నీవీ దేశాధిపతియైన మిత్రసహుని కడకరిగి యతని నర్థించి యారాజు పట్టమహిషియైన మదయంతి కుండలములను గొనిరమ్ము. వానిని ధరించి యారోజున నేను మునులకు వడ్డింప వలయునని యభిలషించితిని. నా యీ వాంఛితము నీడేర్చువేని నీకొక్క శుభంబును గలుగదు. పోయి త్వరగా నా కుండలములను దెమ్మని యాజ్ఞాపించెను. చిత్తమట్లేయని యా యుదంకుఁడు గురుపత్నీ పాదంబుల కెఱఁగి బయలుదేఱి పోయెను. నాఁటి సాయం

గాలము గౌతముఁ డుదంకుఁ డేమాయె నని యడిగి భార్యవలన
వృత్తాంతమును దెలిసికొనెను. అయ్యో! ఆ మిత్రసహుం డిప్పు
డొక శాపగ్రస్తుఁడై యసురభావము నొంది దగ్గఱకు వచ్చిన
వారి నెల్ల మ్రింగుచున్నాఁడు. అతని కడ కేల యుదంకునిఁ బంపి
తివని భార్యను గసరెను. నాతాసంగతి తెలియక పనిచితిని.
ఇప్పు డా యుదంకుని రక్షించు టెల్లు నని యహల్య పతి నడిగెను
కానిమ్ము గడచిన దాని కింకఁ జేయున దేమున్నది. గురుశు
శ్రూషాతత్పరుఁడైన యుదంకున కపాయములు తొలఁగి
పోఁగలవని గౌతముఁడు సమాధాన మిచ్చెను.

ఉదంకుఁడు శరవేగమున మిత్రసహుని రాజధాని
కరుగుచుండెను. త్రోవలో నరణ్యమున నొక పెద్ద వృషభము
మీఁద నెక్కి యొక మహాపురుషుఁడు పోవుచుండెను.
అతఁ డుదంకునిఁ జూచి యన్నా! యలసట నొందినట్లు
న్నావు. నా వృషభము మూత్ర పురీషముల నైకొని నీ
యాకలిఁ దీర్చుకొను మని పలికెను. అంత నుదంకుఁడు సౌమ్యుఁ
డా! నేను నీ కేమి యపకార మొనరించితినని యిట్లు పరిహాస
మాడుచున్నావు. గోమూత్ర పురీషముల భుజించుట యేమి?
యనెను. అందుల కతఁడు "పూజ్యుఁడా! నేను పరిహాస

మారుటలేదు. నీయాచార్యుఁడైన గౌతముఁడును నీవృషభ
మూత్రపురీషముల నుపయోగించియే మహాత్మ్యము నొంది
యున్నాఁడు నీవు పోవు పనికి మూత్రపురీషభోజనము
మిక్కిలి యుపకరించును సందేహింపవలదని నుడివెను. కానిమ్మ
ని యుదంకుఁ డా యెద్దు పేఁడ నొక్కింత భక్షించి మూత్రమును
త్రావెను. ఆవి రెండును మహాపరిమళోపేతంబులై రుచ్యము
లుగా నుండెను.

ఉదంకుఁడు రాజధాని కేగి, రాజు భార్యాసహి
తుఁడై బాహ్యోద్యానవనమున నున్నయట్లు తెలిసికొని, యా
వనమున కరిగెను. వనమున నుదంకునిఁ జూడఁగనే మిత్రసహుఁడు
భయంకరాకారుఁడై నోరుఁ దెఱచి, పాఱుఁడా! నా
కొక్క జంతువైన లభించుటలేదు. కడుపు మండుకొనిపోవు
చున్నది. ఇట్టితఱి నీవు లభించితివి. నీ శరీర మాంసమున
నాక్షుద్బాధ నుపశమింపఁ జేసెద నని దగ్గఱకు వచ్చుచుం
డెను. ఉదంకుఁ డతని వారించి, రాజా! నేను గురుకార్యా
ర్థినై నీకడకు వచ్చితిని. నేను గౌతముని శిష్యుఁడను. మా గురుపత్ని
నీ భార్య కుండలములఁ దెచ్చిపెట్ట వలసినదని కోరినది. అందుల

కై వచ్చితిని. ఆకుండలముల నిప్పింపుము. వానిఁగొనిపోయి గురుభార్య కొసంగి మరల నీవద్దకు వచ్చెదను. అప్పుడు నీయిచ్చ వచ్చినట్లు నన్ను భక్షింపుము. ~~ఈ~~ తుచ్ఛమైన శరీరమునందు నాకుఁ బ్రీతి లేదు. గురుకార్యము భంగమొనరింపకుము. రాజవైన నీకది తగదు. నా ప్రార్థనము నంగీకరింపు మని నిబ్బరముగాఁ జెప్పెను. అంత నాతఁడు నిదానించి యట్లైన చూ నదె యా కనిపించుచున్న మేడకుఁబోయి యందున్న నాదేవి నడిగి కుండలములఁగొనిపోయి నీ గురుభార్యకొసంగి వేగరమ్ము పొమ్మనెను.

ఆ భృగువంశవర్యుఁడు మేడకరిగి దాని నలుమూలల వెదకెను. మదయంతి గనిపింపలేదు. తిరిగి రాజుకడకు వచ్చి ప్రభూ! యేమి యిట్లు లబద్ధముఁ జెప్పితివి. నీరాణి యచటఁ గనిపింప లేదే యనెను. అంత నామిత్రసహుఁడు "నీవు గౌతముని శిష్యుఁడ ననుచున్నావు. గురుకులవాసివి. నీవు పవిత్రుఁడవని నే నెట్లు చెప్పనేర్తును. కాని నా భార్యా పవిత్రులైన వారికి మాత్రమే కనిపించును. నీయందేమి యపరిశుద్ధము తగిలి యున్నదో మఱి నే నెఱుఁగను. పరిశుద్ధుఁడవై పొమ్ము కనిపించు" నని వచించెను.

ఉదంకుఁడు తబ్బిబ్బు పడెను. ఏమి యపరిశుద్ధి తనకుఁగలి
గెనాయని విచారించెను. రాజపత్ని మహిమమున వచ్చెరువు
పడెను. తాను గోమూత్రపురీషములను భుజించి యాచమన
ము చేయక పోయిన విషయము తని హృదయమునకుఁదటా
లునఁ దగిలెను. వెంటనే యచటి యొక కొలంకునఁ బాద
ప్రక్షాళన మాచరించి వార్చి మరల మేడకు వెళ్లెను. మద
యంతి కూర్చుండి యుండెను. ఉదంకునిఁ జూచి లేచి యర్ఘ్య
పాద్యము లిచ్చి పూజించి యాసనమిడెను. అతఁడును సంత
సించి తన వచ్చిన వృత్తాంతమును జెప్పి మిత్రసహుండు
నీ కుండలముల నడిగికొని పొమ్మన్నాఁడని యాసాధ్వి
కెఱుఁగఁ జెప్పెను. అంత నాపురంధ్రి మిత్రసహుని యను
మతి యైనందుల కతనివద్ద నుండి యానవాలు దెమ్మని పలి
కెను. అంత నుదంకుఁడు మరల మిత్రసహుని కడకేగి.
యా విషయమును దెలియఁ బరచెను. అంత నాభూపతి "దా
ని నాచరింపక శుభములు లేవు. దాని నాచరింతమన్న నతి
మహాప్రమాదభరితము" అని యొక వాక్యమును జెప్పి దీని
నా యానవాలుగా మదయంతికిఁ జెప్పుమామె కుండలముల
నిచ్చునని వచించెను.

అంత నతఁడు మరల మదయంతి పాలికరిగి

యారాజు వాక్యమును జెప్పెను. వెంటనే యామె యమూల్యము
లైన తన కుండలములఁ దీసి యుదంకున కిచ్చి 'ఆర్యా! యివి మ
హా పవిత్రములైనవి. వీనిని భూమిపై నెప్పుడును బెట్టవలదు.
వీని నపహరించుటకొఱకుఁ దక్షకుఁడును నాగులును సదా
వేచి యుందురు. జాగరూకుఁడవై గొనిపోయి మా యాచా
ర్యకాంతకిమ్ము, పొమ్మని యనుజ్ఞ యిడెను. ఉదంకుఁడు
హర్షించి వానిఁ దన కృష్ణాజినమునఁ బదిలముగాఁ గట్టు
కొని మిత్రసహుని కడకు వచ్చి చూపి 'రాజ చూడామణీ!
నా వచ్చిన పని నీ యనుగ్రహము వలన సఫలమైనది. నీ దేవికి
నీ వొసంగిన యభిజ్ఞాన వాక్యమది యేమో నా కర్థము గాలేదు
దానిఁ దెలియఁ గోరి నీ కడకు మరల వచ్చితిని. నన్ను గరుణిం
చి, చెప్పుమని యడిగెను. అంత నా యెకిమీఁడు, విప్రోత్త
మా! యేమియు లేదు. నా మాటకర్థమును వినుము. బ్రాహ్మణుదు
లైన వారి సేవ చేయక మనుష్యులకు శుభములు లేవు. లేవు
గదా యని చేయఁ బూనుకొనఁగా దానిలో ననేక కష్టములు
తటస్థించును. నేను బ్రాహ్మణుల నారాధింపఁబోయి వారి
కోపమున నీ రాక్షస భావము నొందితిని. దానిచే నా వాక్య
మును జెప్పితిని. కాని నీ దర్శనమువలన నా పాపము నశించిపోయి
నది. నా కిఁక రాక్షసత్వము లేదు. కృతార్థుఁడనైతిని. నీవున

నీ కుండలముల గురుభార్య కిచ్చి యాశీస్సు నొంది సుఖివై మనుమని యతని వీడ్కొలిపెను.

అంత నాయుదంకుఁడు తిరిగి తన యాశ్రమమునకు వచ్చుచుండెను. త్రోవలో నతఁడు దాహపీడితుఁడై యొక కొలంకును జూచి యొడ్డున నున్న కడిమిచెట్టుకొమ్మకా కుండలములున్న యజినమును దగిలించి మంచినీరుఁ ద్రావఁబోయెను. త్రాగి వెనుకకుఁ దిరుగుసరికి గాలిచేఁ జెట్టుకొమ్మనుండి కుండలములు భూమిపైఁ బడెను. వెంటనే యొక పెద్దసర్పమా కుండలములను నోటఁ గఱచికొని పరువెత్తసాగెను. ఉదంకుఁడు చూచి వెంటఁబడెను. ఆ పామొక పుట్టలో దూరెను. ఆ భార్గవుండును దన చేతికఱ్ఱతో నాపుట్టఁ ద్రవ్వనారంభించెను. పుట్ట తెగుటలేదు. విషాదాకులుఁడై యుదంకుఁడు మేనఁ జెమ్మటలు గ్రమ్మ నూరక త్రవ్వుచుండెను. అట్టితఱినొక విప్రుఁ డచటకు వచ్చి 'యబ్బాయీ! యేల యిట్లు పుట్టఁ ద్రవ్వెద' వని యడిగి యతనిచే వృత్తాంతము నంతయును విని యక్కటా యది వట్టి పాము గాదు. తక్షకుఁడు. తన లోకమునకు వెళ్ళిపోయినాఁడు. వేయి యామడల దూరములో నున్న యా నాగలోకంబునకు నీ వెట్లు పోఁగలవు పాపమని జాలిపడెను. పోలేకపోయినఁ

ప్రాణంబులు విడుతునని యుదంకుఁడు చెప్పెను. అతని దృఢప్రత
మును జూచి యా యాగంతుకుఁడు యాకళ్లెనిట్టిమ్మని తీసికొని
చూచి మరల నిచ్చి వెడలిపోయెను. ఉదంకుఁడా కళ్లెతో మరల
వల్మీకమును త్రవ్వ నారంభించెను. మునుపటివలె గాదు. ఈసారి
కళ్ళెఁ జూపగనే భూమి రెండు బ్రద్దలుగాఁ బగిలెను. ఆత్రోవ వెంట
గొలఁది కాలములోనే యతఁడు నాగలోకమునకుఁ జేరెను. చేరి
తక్షకాది నాగుల ననేకవిధముల స్తోత్రము చేసెను. కానిలా
భము లేకపోయెను. ఉదంకుఁడు విషణ్ణుఁడై యొకచోఁ నిలువఁ
బడి యక్కటా నా యనవధానమునఁ గార్యము చెడినది. శ్రమ
పడి సాధించిన కుండలములఁ జేతులార జార విడిచితి. నేఁడే
వ్రతదినము నే నేమి సేయుదును. గురుపత్ని మానసముఁ గుందించిన
పాపాత్ముఁడనైతి నని చింతించుచుండెను.

అట్టితఱి నచట నెల్లని మొగంబును నల్లని మేనును దెల్ల
నైన తోఁకయుఁగల యొకమేలుజాతి గుఱ్ఱము కానిపించి యు
మ్మనితో "వత్సోదంకా! నీకుఁ గుండలములు వచ్చు నుపాయము
నేఁ జెగింతు నాలింపుము. నా యపాన దేశమును గట్టిగా నీ
నోటితో నూఁదుము. ఏవగించుకొనకుము. గౌతమునాశ్రమము

న నన్ను నీవు చక్కగా నుపాసించిన వలన నీయెడఁ గరుణచే బొడ
సూపితి ననెను. అందులకతఁ డాశ్చర్యమొంది నిన్నునెప్పుడు నేను
చూడలేద! నిన్నెప్పు డుపాసించితిని తెలుపుమనెను. అంత నయ్య
శ్వము, తాపసోత్తమా! నేనగ్ని హోత్రుఁడ నన్ను నిరంతర
మారాధింతువు గదా నాచెప్పిన పని చేయుము నీ మనోరథ
సిద్ధి యగు ననెను.

ఉదంకుఁ డా హయోత్తముని వాలమూలంబును బట్టి
గట్టిగా నూఁదెను. అశ్వ దేహంబు నందలి సకల రోమకూపం
బుల నుండి సధూమంబులైన యగ్నిజ్వాల లుదయించి నాగలోక
ము నంతయుఁ గ్రమ్మెను. నాగు లల్లకల్లోలమై పోయి వచ్చి యుదం
కునికిఁ గుండలము లిచ్చి క్షమాపణము వేడుకొని పోయిరి. మరల
తురంగ మిట్లనియె. భూసురోత్తమా; నేఁడే వ్రతదినము నీవీ
రోజున నే భూలోకమునకుఁ బోవలెనన్న నీకు సాధ్యపడదు. మీ
యుపాధ్యాయపత్ని నిన్నుఁ గోపింపక యుండునట్లు చేసెద నాపై
నెక్కుము. క్షణకాలమున నిన్ను గౌతముని యాశ్రమమునకుఁ జేర్చెద
ననెను. ఉదంకుఁడు మితిలేని యానంద మొంది యశ్వోత్తము
నకు నమస్కరించి పైనెక్కెను. నిమేషకాలంబున నతని గౌతమునా
శ్రమ ప్రాంతమునఁ దింపి యా తురంగ మదృశ్యమాయెను.

అహల్య స్నానమొనరించి సింగారించుకొని కుండలములకై యుదంకుని రాక కెదురు చూచుచుండెను. ఇంతలో నాతఁడు సమదెంచి కుండలముల నాయమ చేతికిచ్చి పాదముల పైఁబడెను. అహల్యయు మిగుల సంతసించి యాతని దీవించెను. గౌతముఁడును శిష్యునిఁ గౌఁగిలించుకొని మూర్ధాఘ్రాణముఁ జేసెను. ఉదంకుఁడు తన పోయివచ్చిన విధము నంతయు గురుని కెఱిఁగించెను. నీగురుభక్తి ప్రభావమున నంతరాయముల నన్నిటి దాఁటి కార్యమును సాధించితి వని యతఁడు శిష్యు నగ్గించెను. స్వామీ! నేను వల్మీకమును త్రవ్వునప్పు డొక బ్రాహ్మణుండు వచ్చి నా కఱ్ఱను దీసికొని మరల నిచ్చెను. అతఁడు తాఁకిన కారణమున దానిఁ జూపినంతనే భూమి రెండుగాఁ జీలిపోయెనది యేమో నాకుఁ దెలియలే దని యుదంకుఁడు గౌతము నడిగెను. దానికి గౌతముఁడు "అతఁ డింద్రుఁడు నీకార్యదీక్షకు నాచార్యభక్తికి మెచ్చి వచ్చి తన వజ్రమును నీకఱ్ఱ యందావేశింపఁజేసి వెళ్ళినాఁడు మఱియు నీ వేగునపుడు వృషభము నెక్కి కనిపించిన వాఁడును నతఁడే. ఆ వృషభము ధర్మమవు మూత్ర పురీషము లమృత'మని తెలిపెను.

ఈ మఱి కుండలాహరణమున సంతసించి గౌతముఁడు తన ననుగ్రహించి యింటికిఁ బంపునని యుదంకుఁ డాశపడెను. కాని యట్లు జరుగలేదు. ఎప్పటి యట్లే యతఁడు గురుకులవాస క్లేశము ననుభవించుచుఁ గాలముఁ గడుపుచుండెను. మరల బహుకాలము గతించెను.

ఒక్క నాఁ డుదయముననే లేచి యుదంకుఁ డడవికిఁబోయి కట్టెలు నఱికి బరువైన మోపు వేసికొని యెత్తుకొని వచ్చి పర్ణశాల ముందుఁ బడవైచెను. గురుఁడును గురుభార్యయు ముంగిటఁ గూర్చుండి యుండిరి. కట్టెల యందుఁ జిక్కుకొని యుదంకుని జడ యొకటి తెగి మోపుతోఁ గిందఁ బడెను. అది తెల్లగా జనపనార వలె నరసి యుండెను. దానిఁ జూచి యుదంకుఁ డేడువసాగెను. గౌతముఁ డతనిం జూచి తన కుమార్తె యగు మరుద్యుతినిఁ బిలిచి యతని కన్నీళుల భూమిపైఁ బడకుండ దోసిటఁ బట్టుమని చెప్పెను. ఆకన్య యట్లే యొనర్చినది. పిదప గౌతముఁ డుదంకు నేల యేడ్చెదవని ప్రశ్నించెను. అతఁడు 'గురుచంద్రా! నేను గురుకుల వాసముననే ముదుకఁడ నైతినని నేఁడే తెగిన నా జడ వలన నెఱింగితిని. ముదిసిన నాకింక గృహ

...ప్రస్థుఁడు
201

సక్తు ప్రస్థుఁడు

అతిథి పూజన మవశ్య కర్తవ్యము.

"కౌరవ కులోత్తమా! నీ యజ్ఞము లోఁ సమానమైన జన్నము నొనరించిన వాఁడు ముల్లోకముల లేఁ"డని యుద్దాలకుఁడు కొనియాడెను. "చంద్ర కులోత్తంసా! నీవతి మృష్టాన్నములచే జనుల సంతృప్తి పఱచిన వాఁడు మఱొక్కఁడు లేఁడు. నీ పెట్టిన భోజనములచే మాపొట్లు లింత వఱకును స్వాధీనము కాక యున్న"వని రైభ్యుఁడు పలికెను. "రాజా నీ గోదాన భూదాన హిరణ్యదానములచే సంతోషపడని వాఁడొక్కఁడైన నీ యజ్ఞమునకు వచ్చినవారిలో లేఁ"డని యుతథ్యుఁడు ప్రశంసించెను. "ఇట్టి వైభవము మున్ను విన్నదిగాదు కన్నదిగాదు ముందును జరుగబో"దని సుమిత్రుఁడు సంభాషించెను. "నలనహుష భగీరథాదులు జేసిన హయమేధములు దీనిలో సరిపోలునని మాత్రము చెప్పుటకు వీలులే"దని ప్రహ్లాదుఁడు వక్కాణించెను.

ఇట్లు బ్రాహ్మణులందఱును జుట్టును జేరి కొనియాడు చుండఁగా, ద్రౌపదీ సహితుఁడై ధర్మరాజు సింహాసనమున గూర్చుండి యానందించుచుండెను. భీమాదులైన తమ్ములను

సంతసించుచుండిరి. అశ్వమేధ యాగము నాచరించి రాజులనెల్లర సత్కరించి పంపి పాండవులు లోలిక గాఁ గూర్చుండిరి బ్రాహ్మణులతో జరిగిన యజ్ఞ విశేషములఁ దలఁచుచు మహోత్సాహములో నుండిరి.

అట్టితఱి నా యాస్థాన మంటపమున నున్న యొక కలుగునుండి ముంగిస యొకటి వారి ముందఱి కరుదెంచి యందఱు విన "నీ ధర్మరాజు చేసిన యజ్ఞము కూడ నొక యజ్ఞమా యింత మాత్రమునకేనా, యీ విప్రులందఱు నిట్లు స్తోత్రములు చేయుచున్నారు. యీ పాటి క్రతువు నాచరించినందులకేనా, పాండవుల కీ యుబ్బు. చాలు బాగున్నదిలే" మ్మని యనాదరముగా పలికెను. దానివిని పాండుకుమారులు నివ్వెఱపోయిరి ద్రోవది మొగము చిన్నబోయెను. అంత నా ద్విజులు ముంగిసతో 'నేమి యిట్లు సడించితివి? ధర్మజు నశ్వమేధము మహావైభవముగా జరిగినది. జగత్తంతయు సంతసించినది. ఏ లోపమును జూచి నీ విట్లనుచున్నా" వని యడిగిరి. అంత నకుల మిట్లు చెప్పెను.

"ఓయీ! వినుఁడు పూర్వము ధర్మక్షేత్రమైన కురుక్షేత్రమున మహాపవిత్రుడైన భూసురుఁ డొకండు గలఁడు! ఆతఁడు

సత్యప్రస్థుఁడు నాఁ బరగు. ఆతని భార్యయుఁ గుమారుఁ
డును గోడలును ధర్మచారిత్రులు. సత్యప్రస్థు ననుసరించి
వర్తింతురు. ఆ హాయుఁడు కామలోభాదుల జయించి సమ
లోష్ట కాంచనుఁడై యుంఛవృత్తితో జీవించుచు దపము
నర్చుచుండెను. ఒక్క సమయమున మహా ఘోరమై యాదేశమున
ననావృష్టి దోషము సంభవించెను. నదీనదములెండిపోయెను.
చెట్లు చేమలు మాడిపోయెను. భూగత జలంబును లోనికిఁ
బాయెను. పశుపక్షిమృగాదులు తినుటకు నాహారము లేక
త్రాగుటకు నుదకము లేక యల్లాడిపోవుచుండెను. జనులు
నిరంతరము వర్షమునకై నింగి వంకఁ జూచిరి. మేఘములొక
ప్పుడు క్రమ్మినను దుంపర విడుచుట యేకాని వర్షింపవయ్యె.
స్త్రీలను రక్షిం ప్రవృత్తి యాగిపోయెను. ఆహార విషయమున
దల్లిబిడ్డ యను వ్యవస్థ లేక యెవరికి వారే ముందుపడి గ్రహిం
పసాగిరి. లోకము గగ్గోలెత్తిపోయెను. క్షామదేవత వికట
భయంకర రూపములో దేశమునఁ దాండవించెను

అట్టితఱి సత్యప్రస్థుని యుంఛవృత్తికి భంగము వాటిల్లె
ను. ఉంఛవృత్తి యనఁగా వీథులయందలి ఱోళ్ళ దగ్గఱి గృహస్థుల

దంచుకొనునప్పుడు పడిన గింజల నేఱికొని యా ధాన్యము తో జీవించుచు. గేస్తులకే దుర్లభమగుచుండగా నిక నేఱి కొను వారికెక్కడిది ధాన్యము? అట్లే యా నలువురును నేఱికొని వచ్చిన యల్ప తృణ ధాన్యమును పిండిఁగొట్టి భుజించుచుండిరి. కాని వారి యాకలి యేమాత్రమును దీఱుటలేదు. అందఱును జిక్కి శల్యావశిష్టులై యుండిరి. ఒకదినమున వారు నలువురును నాల్గు వైపులకుఁబోయి సాయంకాలమగు వఱకును ధాన్యము నేఱి కొని తమ పర్ణశాలకుఁ జేరిరి. నలువురు తెచ్చినవి కలిసి యొక కుంచెడైనవి. వానిఁ జక్కగా దంచి వేయించి పిండిఁగొట్టిరి. కరణీయములైన యనుష్ఠానముల నెల్ల దీర్చికొని వారు నలువురును సాయంసమయమునఁ బేల పిండిని సమభాగములుగాఁ బంచి కొని భుజింప నుద్యోగించు వారలై యుండిరి.

అట్టి సమయమున నొక్క మహీసురుఁ డతిథియై వచ్చి యుస్సురనుచు నాపర్ణశాల ముంగిటఁ గూర్చుండఁబడెను. అతని వదనము మిగుల వాడి యుండెను. కన్నులు లోనికేగెను. పొట్ట నడుమున కంటుకొని పోయెను. ఆకలి దప్పులచే సొలుసొలు లాడుచు వివశుఁడై నేల కొఱఁగెను.

సక్తుప్రస్థుఁడును నతని కుటుంబమును బ్రాహ్మణు

జూచి సంభ్రమములో వేచి యాతనిఁ బర్ణశాలలోనికిఁ గొని పోయి, యాసనముపైని కూర్చుండఁ బెట్టెను. సత్యప్రస్థుఁడు నీరు వోయఁగాఁ గుమారుఁ డతిథి పాదములఁ గడిగెను. మునిపత్ని తమున యంగవస్త్రమునఁ గాళ్లు దడి యొత్తెను. కోడలు విసనఁ గైకొని విసరెను. అంత సత్యప్రస్థుఁడు తన పాలుగా వచ్చిన పేలపిండి నతని ముందుఁ బెట్టి స్వామీ! దీని భుజించుము. "అభ్యాగత స్స్వయం విష్ణుః" అన్నట్లు నన్ననుగ్రహింప వేళకు వచ్చిన విష్ణుఁడవు. నీవు మిక్కిలి యలసి యాఁకొని యున్నట్లు కానిపించుచున్నావు. గ్రహింపుమని వేఁడెను. ఆ బ్రాహ్మణుఁడును సంతసించి యాపిండిని నాలుగు ముద్దలలోఁ దినివైచెను ఇంకను తినవలయు నన్నట్లుగాఁ జూచుచుండెను. అంత సత్యప్రస్థుఁ డతిథి యాకలిఁ బూర్తిగాఁ దీర్చలేక పోయితినే యని విచారపడుచుండెను. అతని భార్య యావిషయము నెఱింగి, భర్తతో, స్వామీ! నా పాలి పిండి కూడ నిచ్చెదను. ఈ భూసురోత్తముని తనుపుమనెను. అందుల కతఁడు, వనితా! పశులు మృగములు కూడఁ దమప్రియులకు నాహారముఁ గొనివచ్చి ముక్కులతోఁ బెట్టుచుండును గాని ప్రియురాలి యాహారమును గొనవు. నీవా మిక్కిలి యాఁకలిగొని శుష్కించి యుంటివి.

అతిథిని నుపవసింపఁజేయఁజాల, భార్య సంతోషించు నట్లుగాఁ బ్రవర్తింప నేరని, మగఁడుభయ లోకములఁ గష్టింబడును. గాన నీ సత్తువులో నెట్లు లతిథినిఁ బూజింతు" ననెను.

అందులకామె, స్వామీ! సతికి భర్తయే చుట్టము, గురుఁడు. తల్లి, తండ్రి, దైవము నన్నియు మగఁడే. అతనికి మనఃప్రియంబుగా వర్తించుటయే నాతికిఁ బరమ ధర్మము. నీవు పస్తుండగా నేనీ పిండిని భుజించి, సుఖముగా నుండ నేర్తునే? వలదు దీనిఁ గూడ నిచ్చి యతిథికిఁ దృప్తిఁ గూర్పు"మని యామెయుఁ దనపాలి పిండిని భర్తకొసఁగెను. అతఁడాపిండినిఁగూడ నతిథికి నొసంగి, బాబూ! నీ యాఁకలి తీఱినట్లు లేదు. పాపరహితముగా నార్జించిన యీ పిండినిఁ గూడ భుజింపు మనెను. ఆ బ్రాహ్మణుఁడు దానిఁ గూడఁ గొని మెసవెను. కాని తృప్తి పడినట్లు కనిపింపలేదు. అంతట సత్యప్రస్థుఁడు మరలఁ జింత నొందెను. తండ్రి బాధపడుటఁ జూచి కుమారుఁడు "తండ్రీ! యీ యతిథి కింకను తృప్తిగాలేదు. నాభాగమైన పిండినిఁగూడ నొసఁగి పరితృప్తినిఁ గావింపుము. తండ్రి చిత్త మానందపడునట్లు వర్తించు కుమారుఁడే కుమారుఁడు. గావున నట్లు సేయు మనెను. అంత నా సత్యప్రస్థుఁడు నాయనా! యెంత వయస్సు వచ్చినను కుమారుఁడు

తండ్రికి బాలుఁడుగానే కనిపించును. బాలురకు నాకలి యెక్కువ. కుమారుల యాకలిఁ దీర్పఁ జాలని తండ్రి యెట్టి తండ్రి? నీ భాగము నతిథికిచ్చి నీవు బాధపడు చుండఁగా సహింపఁ జాలననెను. దాని విని కుమారుఁడు తండ్రీ! జనకుఁడే కుమారుఁడుగా భార్యా గర్భమునందుఁ జొచ్చి పుట్టుచున్నాఁడని "ఆత్మా వై పుత్ర నామాసి, అంగాదంగాత్ సంభవసి" అని యివి మొదలగు వేదవాక్యములు చెప్పుచున్నవి. ఇప్పు డీ యతిథి పూజనమునఁ గొఱఁత గా నుండఁ జేసి నిన్ను నీవు రక్షించుకొనుము. నీవు రక్షింపఁబడిన నేనును రక్షింపఁబడిన యట్లే. సందేహింప వలదని తన భాగము నిచ్చెను. ఆ మాటలకు నాతఁడు మోదపడి యా పిండిని సైతము బ్రాహ్మణున కొసంగెను. అతఁడు దానిఁ దిని గూడఁ దృప్తిఁ గనఁబడఁడయ్యె.

ఇంక నేమి సేయుదునా యని డెందమునఁ గుందుచున్న మామ సన్నిధికిఁ గోడలు తన భాగమైన సక్తువును గొని వచ్చి, దీనిఁ గూడ నతిథి కొసంగు మనెను. అందుల కా తాపసుఁడు 'తల్లీ నీవు పడుచుఁ గడు బాలవు. ఆఁకలచే నీ యంగములన్నియు డస్సి శిథిలములై యున్నవి. ఇట్టి నిన్నెట్లుపవసింపఁ జేయఁగలను. వలదనెను. దాని కా ముగుద "మీరు నాకుఁ బూజ్యుఁడైన భర్తకుఁ బూజ్యులు. మీ శుశ్రూష కేగదా నా

ప్రాణములు శరీరమును. దాని నాఁటివి యేల? మీరలందఱు
నుపవసించి యుండగా నేను మాత్రము హాయిగాఁ గడుపు నింప
నేర్తునే. నా కది తగునా? నన్ను పుణ్యశీలగాఁ జేయుఁడలం
చితిరేని నా సక్తువుఁ గూడఁ గైకొని నన్ననుగ్రహింపుఁడని
యా చెలువయుఁ దన పాలి పిండి నిచ్చెను. దానిఁ గూడఁ గైకొని
యా యతిథి నిశ్శేషముగా భుజించి తృప్తుఁడై సంతసించి
యథేచ్ఛగాఁ జనియెను. ఆ నాఁడు వారాహార మేమియుఁ
గొనక యుపవసించిరి. దాని మానసమున నైనను వారికి బాధ
లేదు. అతిథిపూజనము సేయఁ గల్గితిమను నానందమే వారి
యుందలి డెందములఁ గ్రందుకొని యుండెను.

మఱునాఁ డుదయముననే నిత్యకర్మానుష్ఠా
నములన్నియుఁ దీర్చికొని మరల నాహారమును సేకరింపుటకై
వారు బయలు వెడలిరి. నాఁడు సాయంకాలము వఱకును తిరిగి
నను ధాన్యమేమియు లభింపలేదు. రిక్తహస్తులై యింటికిఁ
జేరిరి. సక్తుప్రస్థుని కుమారుఁడు మాత్ర మొక కందదుంపను
దేఁ గలిగెను. దానినే వండి వారు నాలుగు భాగములుగా
పంచికొని యా సాయంసమయమున మెసవఁ బోవుచుండిరి. అట్టి
తఱి నొక శూద్రుఁడు విపరీతమైన యాఁకలిచే బాధపడు

డు నతిథియై వచ్చి "బాబూ నాకడుపు మండిపోవుచున్నది పట్టెడన్నమునుగాని మఱియేయాహారమునైనఁ బెట్టి నాప్రాణములు నిలుపు" డనెను.

సత్యప్రసన్నుఁడు సంతసమున వికసిల్లిన మోముతో లేచివచ్చి యతని లోనికిఁ గొనిపోయి, యాసనమిడి మొదటినాఁటి యతిథిని వలెనే పూజించి తన పాలిటి దుంప నొసఁగెను. దానిలో నతని యాఁకలి తీఱదాయెను. మరల భార్య తన భాగము నొసఁగెను. దానిఁ గొనియుఁ దృప్తి వహింపఁ డయ్యెను. అంతఁ గొడుకు కోడలును దమతమ భాగముల నొసంగిరి. అట్లు దుంప నంతయును నిరవశేషముగాఁ గొని సంతసించి యా యతిథి చనెను.

బ్రాహ్మణుఁడును నతని కుటుంబమును జేయునదిలేక దుంపను వండి వార్చిన గంజిలోఁ గొంచెముప్పువేసి దానిని నాల్గు భాగములు చేసికొని యుపయోగింప నుద్యుక్తులైరి. ఆసమయమున నొక్క మాలవాఁడాఁకలచేఁ గనకనలాడుచు వచ్చి 'స్వామీ! నాప్రాణములు పోవుచున్నవి. ఇంత యన్నమును బెట్టి రక్షింపుఁ' డని వేడుకొనెను. ఆ తాపసి వానిం జూచి యత్యాదరముతో నర్ఘ్యపాద్యములిచ్చి పూజించి తన భాగమైన యాహారము నాతని కిచ్చెను. దానిఁ ద్రావి

తృప్తి వహింపని యతనిఁ జూచి మునిపతియుఁ గొడుకున
కోడలును దమతమ భాగముల నిచ్చిరి. అంతయును ద్రావి యు
తఁడు స్వేదదీఱి పర్ణశాలనుండి వెలికి వచ్చి బయలునొక
యాసనమునఁ గూర్చుండెను. అతని నుపచరించుచున్న యా
మహీసురుని నతని కుటుంబమును జూచి యా యతిథి, మౌని
వర్యా! నేను మాలవాఁడను గాను నీ యతిథి పూజన మెట్టి
దో చూడ వచ్చిన ధర్ముఁడను. నిన్ను బ్రాహ్మణుఁడుగను
నిందారక శూద్రుఁడుగను వచ్చినదియు నేనే. భక్తియు, వినయ
ము, శ్రద్ధ, ఓర్పు, నతిథుల యందుఁ బ్రీతి నీయందు
సుస్థిరములై యున్నవి. నీవంటి పరమ ధార్మికుఁడు మఱి
యొకఁడు లేఁడు. నీ కావించిన యీ దానమునకు విస్మితులై
యాకసమున నుండి చూచుచున్నారు దేవత లదే చూడుము.
అని చూపు సమయమున దివినుండి యాసన్నప్రస్థుని మీఁదను
నతని కుటుంబము మీఁదను వేల్పులు పుష్పవర్షము గురిసిరి.

మఱియు నాధర్ముఁడు "ద్విజోత్తమా! యాఁకలి దప్పు
లు మానవుని జ్ఞానమును దయను డిందు పఱచును. వానిని
జయించి నీవు భార్యా బిడ్డయని యభిమానింపక యతిథి
పూజన మొనర్పఁగంటివి. నీ కాలికిప్పుడే బ్రహ్మలతన

లోకమునుండి విమానమును బుత్తెంచు. ఆ విమానమునెక్కి స
కుటుంబముగా బ్రహ్మలోకంబున కరుగుము. ఎన్ని ధర్మ
ములైనను, యజ్ఞములైనను పవిత్ర శీలములో నార్జించిన కొ
లఁది దివ్యమునైనను బాంతభూమిన వాసఁగులులో సరి
దూగఁజాలవు. అనివచించి నిజస్వరూపమును జూపెను. సత్య
ప్రస్థుఁడు నాధర్మదేవతకు దండప్రణామ మాచరించి నిలిచె
నంతలో గగనమున మణిభూషితంబై యంచలు గట్టిన
దివ్య విమానంబు దోఁచెను. దానిఁజూచి యముఁడు, వి
ప్రవర్యా! అదె చూచిత్రవిమాన మరుదెంచుచున్నది. నీవును
నీభార్యయుఁ గొడుకును కోడలును సుఖులై యవ్విమానం
బునెక్కి బ్రహ్మలోకంబున కరుగుడని వచించి యాపిత్ర
పతి యదృశ్యుఁడయ్యెను. విమానము భూమికి దిగెను. సత్య
ప్రస్థుఁడు కుటుంబముతో నవ్విమాన మెక్కి సత్యలోకంబున
కరిగెను." "ఆ సత్యప్రస్థుని యాశ్రమమున నొక్క బిలమునందు
వసించుచున్న నేను దానినంతయుఁ జూచి యచ్చెరువందితి మా
లవాని రూపములో నతిథినై వచ్చి యముఁడు సత్యప్రస్థుఁ
డిచ్చిన గంజినంతయుఁ ద్రావి చేతులు గడిగిన యాబురదలో

పవిత్రమని పొరలాడితి. దానిచే నాకీ శిరస్సును సగమైన
నావ ప్రక్కయు బంగారమైనవి. రెండవప్రక్క గూడబం
గారమును జేసికొనవలెనని దానధర్మములు యజ్ఞయాగా
దులు చేయుచోట్లను నెల్ల వెళ్ళి వారి దాన జలంబుల మునుం
గుచునుగాని రెండవప్రక్క బంగారుగానే లేదు. ఇప్పుడు
లోకోత్తర చరిత్రుండైన ధర్మజుండు హయమేధ మొనరించు
చున్నాఁడిటనైన నగునేమోయని గంపెఁడాసతో వచ్చితి.
ఈ రాజు యాగాంతావభృథ జలంబునను దానసలిలంబు
లను గ్రుంకులాడితి. బంగారుగాక పోయినఁ బోవుఁగాక. బి
క్రింత పచ్చఁదనమైన నా ప్రక్కకు నబ్బదయ్యెను. గావున నా
సక్తుప్రస్థుని పేలపిండి యజ్ఞమునం దీధర్మరాజు మఖము
సహస్రాంశమునకైనఁ జాలదు. ఎందులకు మీరందఱు నిట్లుబ్బి
పడుట" యని యా ముంగిస యెటు పోయెనో కానరాకుండ
నరిగెను.

కపటభావము గౌరవభంగ మొదవించును.

పూర్వము మనువు వంశంబున మరుత్తుడను రాజుద్భవించెను. అతడు నాగాయుత బలుడు. దండనీతిజ్ఞుడు. ధర్మతత్పరుడు. శ్రితజనకల్పకము. దయాళుడు. సకల సుగుణములకు నెలవు. వాని పరిపాలనమున ప్రజలు దుఃఖమన నెట్టిదో యెఱుంగక సుఖించిరి. మహా వైభవోపేతుడై యారాజు దేవేంద్రు నతిశయించి వెలుగొందుచుండెను. అతని శక్తి సామర్థ్యంబులకు వైభవమునకు నింద్రుడసూయపడుచుండెను.

ఆ మరుత్తుడొక్కపరి యశ్వమేధ యాగము నొనర్ప సమకట్టి యుపద్రష్టగా బృహస్పతి నర్థింపవలెనని నాకంబున కరిగెను. ఇట్లు మరుత్తమహారాజు వచ్చునని ముందే తెలిసికొని యింద్రుడు గీష్పతిని బిలిపించి 'నిన్నుపద్రష్టగా వరించుటకై మరుత్తు నీవద్దకు రాఁబోవుచున్నాడు. అతడిదివఱకే నన్నులక్ష్యము చేయకున్నాడు. ఇక నీవు హయమేధ మతనిఁ జేయించిన దోసము వచ్చును. కావున నెట్లైన నతని యజ్ఞము భంగపెట్టి పరాభవింపవలెను.

అతఁడు చెప్పినట్లుగా నంగీకరించి మఖముఁ జేయుట
కు వత్తుననియు, సంభారము లన్నియు సమకూర్పుమనియుఁ
జెప్పి లగ్నమును నిశ్చయించి పంపుము. తరువాత ముహూర్త
ము సమీపించిన పిదప నేను వచ్చుటకు వీలుపడదని కబురుచే
యుము. దానితో నతఁడు క్రుంగిపోవును. మరుత్తునకు
విషాదముఁ గలిగించుటయే నాకు ముదావహము. మఱియు
దేవతాప్రభుఁడనైన నాకుఁ బౌరోహిత్యమును జేయు
నీవొక మనుష్యునికి నార్త్విజ్యము నొనరించుట నీ గౌరవ
మునకు భంగము కాదా. కావున నిట్లతని మోసగింతము.
నా చెప్పిన యట్లొనర్పు" మని చెప్పెను. బృహస్పతియు నింద్రు
ని వాక్యములకు సమ్మతించెను.

మరుత్తుఁడు బృహస్పతి యింటి కరిగెను. అతనిఁ జూడఁ
గనే యాంగిరసుఁడు సంభావించి యర్ఘ్యపాద్యాసనాదు
లిచ్చి సత్కరించి కుశలప్రశ్నముఁ గావించెను. అతఁడును నతని
కి నమస్కరించి కూర్చుండెను. కొంతవడి మాట్లాడిన పిదప నేమి
పని మీఁద వచ్చితివి? నీవు మను వంశ దీపకుఁడవు. సత్యవ్ర
తుఁడవు. ధర్మచారిత్రుఁడవు. చెప్పుమని గీష్పతి యడిగెను.
అందులకతఁడాచార్య సత్తమా! నేనొక యశ్వమేధమొనర్పఁ
బూనితిని. దానికిఁ దమ రుపదర్శనంబుఁ బూనవలె. సామా

న్నీలనుపాధ్యాయులుగా వరించుటకు నాకనుమతి లేక, మీసన్ని
ధికి వచ్చితిని. నా ప్రార్థనము మన్నించి నన్ననుగ్రహింపవలెనని
వేడుకొనెను. అంత నా బృహస్పతి "రాజేంద్రా! నీవు కోరిన నేను
రాక పోవుటయు నుండునా? నీ తాతయైన కరంధమునకు
నుపద్రష్టనై మా తండ్రి యంగిరసుడు పెక్కు యాగంబు
లు చేయించె. మన సంబంధ మీనాటిది గాదు. నీ వంటి యా
యజమానుడు నాకు మాత్రము మెరుగు లభించునా? సర్వసంభా
రములు సమకూర్పుము. తప్పక వచ్చెద" నని ముహూర్త నిర్ణయ
మొనరించెను. మరుత్తుడు సంతసించి యతని యడుగులపై
బడి సెలవు గైకొని వెనుకకు మరలెను. మరుత్తుని గాంచి
మరల నా దేవగురుడు, రాజోత్తమా! సంభారముల సమృద్ధ
ముగా జేకూర్పుము. యజ్ఞము జగజ్జేగీయమానముగా నుండ
వలెను. బృహస్పతి యుపదర్శనంబు నందలి శోభ యెల్లరకు
తెలియవలయును. కాని నేను పరాధీనుడను. ఇంద్రుని యజ్ఞ
కార్యము లేవియు నడ్డురాకున్న నీ మఖమును విజయవంతము
గా నెఱవేర్చిరా గలను. అయిన నిప్పు డేమియు నడ్డువచ్చునవి
లేవనెమ్ము. ఒకవేళ నేదియైన వచ్చినను నీ విషయమును జెప్పి
న నింద్రుడును సమ్మతింపక పోడు. తొంబది తొమ్మిది పా
ళ్ళు వచ్చెదను. సందేహము వలదు. పొమ్మని యొకింత సం

దుంబుకొని చెప్పెను.

ఇంద్ర బృహస్పతుల కుతంత్రమెఱుంగని యీతఁడు నిజముగా నా యమర గురుఁడు యజ్ఞమునకు వచ్చుననియు, నతఁడు వచ్చిన యజ్ఞ వైభవముఁ జెప్పనలవి గాదనియు నానంద పడుచు భూలోకంబునకు వచ్చెను. హిమాలయ పాదమున యజ్ఞ వాటికను గడు విశాలముగా సుందరముగా నిర్మింపఁజేసెను సర్వ సంభారములు సమకూర్చెను. మరుత్తు మఖ మొనరింపఁబోవు చున్నాఁడు. దాని కుపద్రష్ట దేవ గురువైన బృహస్పతి యఁట. చూడఁదగిన కార్యమని జనులు గగ్గోలుగాఁ జెప్పుకొనసాగిరి ముహూర్తము సమీపించెను. హిమాలయ ప్రాంతమంతయుఁ బండిళ్లతోఁ బాకలతో నిండి కళకళలాడుచుండెను. మరుత్తు రేయుఁ బవళ్లు నిద్రాహారములు లేక కావలసిన వానినెల్ల సమకూర్చు చుండెను. లగ్నము సమీపించిన కొలఁది జనులకును, రాజునకు ను, హర్షము, నుత్కంఠ యధికమగుచుండెను. యజ్ఞారంభ ము ముహూర్తము నాలుగు రోజులున్నదనఁగా బృహస్పతి యొద్ద నుండి దేవదూత యొకఁడు వచ్చి మరుత్తునితో "రాజా నీ యజ్ఞమును జేయించుటకు నమర గురుఁడు వచ్చెదనని చెప్పియున్నాఁడఁట. కాని యిప్పుడే సురరాజును నొక యజ్ఞము

ను జేయుచుండినాఁడు. దానిచే నీ యాగమునకు వచ్చుటకు
తనకు వీలుపడదనియు మరి యొక యుపాధ్యాయుని వ
రింపుమనియు, ముందుగా నీ విషయమును నీకుఁ జెప్ప
కున్న నీవు మోసపడుదువనియుఁ గరుణాళుఁడై బృహస్పతి
నన్ను నీకుఁ జెప్పుటకుఁగాఁ బంపించినాఁడు. తరువాత నీ
యిష్ట"మని యతఁడు వెడలిపోయెను.

మరుత్తుఁడీవార్త వినగనే నివ్వెఱపోయెను. జనమంతయు
నిరుత్సాహమంత నొందెను. మంత్రులు కలంగిరి. సామంతు లది
బృహస్పతి చేసిన మోసమనిరి. రాజునకు దిక్కు తెలియకుండ
బోయెను. ఇంత కొలఁది వ్యవధిలో నుపద్రష్ట యెవరు దొర
కుదురు? చింతాక్రాంతుఁడై యారాజు మరల దివమునకుఁ
బోయెను. ఇంద్ర బృహస్పతు లిద్దఱు నొక్క చోటనే గూర్చుం
డియుండిరి. వారికి నమస్కరించి రాజు కోపముతో "నాచార్య
వర్యా! నిన్ను నమ్మికొని యజ్ఞసంభారము లన్నియుఁ జేకూర్చితిని
వచ్చెదనని గట్టిగాఁ జెప్పి యిట్లు మోసగించుట మీవంటి పెద్దలకుఁ దగ
దు. నేను వచ్చిన యప్పుడే నాకు రా వీలుపడదని చెప్పియుండిన నా బాధ
నేను పడువాడను. ఇప్పుడు నాకే యుపాధ్యాయుఁడు దొరకును.
యజ్ఞము సేయకున్న నా సంభారము లన్నియు వ్యర్థమై నశించిపో

వును. మహీలోక మంతయు నీవు నాకొనర్చు సుపదర్శనమును దర్శింప నువ్విళ్ళూరుచున్నది. ఆ యుత్సాహము నంతయు మాప వలదు. ఎట్లైన వచ్చి నన్ననుగ్రహింపు డని పాదములపైఁ బడెను.

అంత నా వేల్పుబొజ్జ "రాజా! నేను నీ యజ్ఞమునకు వచ్చెద నన్న మాట యథార్థమే. కాని నీతో నొక మాట చెప్పియున్నాఁడను. నీకు గుర్తున్నదో లేదో. ఏమనిన నేను పరాధీనుఁడను. ఇంద్రుని యజ్ఞకార్యము లేవియు నడ్డురాకున్న వచ్చెద నని యంటిని. నే నేమి సేయుదును.?. ఇప్పుడే యీ దేవతావిభుని జన్నమును నుపక్రాంత మైనది. కావుననే నీవు మోస పోదువని ముందుగానే తెలియఁ జేసితి ననెను.

పుడమిఱేఁడు దేవేంద్రునిఁ బ్రార్థించి బృహస్పతినిఁ బంపవలసినదిగా నర్థించెను. కాని యింద్రుఁడు నవ్వి నరేంద్రా! తనను మాలిన ధర్మ ముండునా? నీ యజ్ఞము కొనసాగుటకై నా సవనమును మానుకొందునా? నీకు నీ యాగ మెట్టిదో నాకు నామఖ మట్టిదే. నే నెట్లు పంపింప నేర్తును.



నందన వసంతము

కృతికర్త
కవిభట్టారక మొవ్వ దాశరథిసూరి

పూడివాడ
రేపల్లె తాలూకా



శ్రీవేణు గోపాల సేవాశ్రమాధిపతులు, తర్క వేదాంత "కవిభట్టారక"
శ్రీ మొవ్వ దాశరధి సూరి "విష్ణుదాసు" గారు.

పూడివాడ. ది 30-8-199[illegible]

